సంక్షేమ సారథికి
ఆత్మీయ స్వాగతం

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్రకు సెంట్రల్ నియోజకవర్గంలో జనం నీరాజనం పలికారు. వేలాది మంది ప్రజలు తమ అభిమాన నేతను చూసేందుకు తరలివచ్చారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గంటల కొద్దీ వేచి ఉండి జననేత జగనన్నకు కనులారా చూశారు. వృద్ధులు, మహిళలు, యువతీ యువకులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా కదిలివచ్చారు. సంక్షేమ సారథికి ఆత్మీయ స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ


అశేష జన సందోహంతో వారధి నుంచి తూర్పులోకి అడుగుపెట్టిన మేమంతా సిద్ధం జగనన్న బస్సు యాత్ర


బస్సు యాత్ర వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి అవినాష్, సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు


జగనన్నను సెల్‌ఫోన్లలో బంధిస్తున్న దృశ్యం


సెంట్రల్ నియోజకవర్గంలో వెలంపల్లి ఫ్లెక్సీలతో అభిమానుల కోలాహలం


జగనన్నకు హారుతులిచ్చేందుకు వేచి ఉన్న మహిళలు


పవర్ షాట్స్‌తో అభిమాన నేతకు స్వాగతం పలుకుతున్న ప్రజలు


ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


వారధి మీదుగా విజయవాడ నగరంలోకి వస్తున్న జగనన్న బస్సు యాత్ర


అరచేతిలో హారతి ఇస్తున్న అభిమాని


అభిమాన నేత జగనన్నకు అభివాదం చేస్తున్న మహిళలు


జగనన్నను చూసేందుకు వీక్షిస్తున్న అభిమానులు

క్లుప్తంగా

మధురంగా స్వర సంగమం



విజయవాడ కల్చరల్: స్వరలయ సంగీత సాహిత్యసేవా సంస్థ ఆర్క్ మీడియా ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన స్వర సంగమం మధురంగా సాగింది. చిత్ర, జానకి, సుశీల, ఘంటసాల, బాలు, రామకృష్ణ గానం చేసిన గీతాలను వైఎస్ రామకృష్ణ, అనిల్ కుమార్, బ్రహ్మానందం, గాయత్రీ భరద్వాజ, శిరీష, కల్యాణ శిరీష, భాగ్యశ్రీ, వాణి కుమారి మధురంగా పాడి వినిపించారు. మోహన్ రాం ప్రసాద్ వ్యాఖ్యానం చేశారు. సంస్థ కార్యదర్శి ఎస్ఆర్ ప్రభాకర్ పర్యవేక్షించారు.

ధర్మ స్వరూపుడు శ్రీరామచంద్రుడు



విజయవాడ కల్చరల్: ధర్మ స్వరూపుడు శ్రీరామచంద్రుడని ఆధ్యాత్మికవేత్త మరధూరి నరసింహాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సరం ఉగాది, శ్రీరామ నవమి సందర్భంగా పున్నమ్మ తోటలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న శ్రీ మద్రామాయణ సప్తాహం కార్యక్రమాలు భక్తిరస ప్రధానంగా సాగుతున్నాయి. శనివారం నాటి కార్యక్రమంలో నరసింహాచార్యులు రామాయణంలో సేవా గుణం అంశంగా ప్రసంగించారు. లక్ష్మణ స్వామి భాతృ(సోదర) ప్రేమ అన్నకు నిరంతరం సేవ చేయడం ప్రధానంగా కనిపిస్తుందని తెలిపారు. సేవా గుణానికి ప్రతీక హనుమంతుడని తెలిపారు. కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ సీవీకే ప్రసాద్ నిర్వహించారు.

మళ్లీ మీరే రావాలి జగనన్న

- ఉరకలేసిన ఉత్సాహం
- జై జగన్ నినాదాలతో హోరెత్తిన నగరం
- యువతలో జోష్ నింపిన యాత్ర
- తమ అభిమాన నేతను చూసి కేరింతలు కొట్టిన కార్యకర్తలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఉత్సాహం ఉరకలేసింది... జై జగన్ నినాదాలతో నగరం హోరెత్తింది. యువతలో జోష్ నింపింది. తమ అభిమాననేత చూసిన ఆనందంతో కేరింతలు కొట్టారు. ఆ మధుర స్మృతులను సెల్‌ఫోన్‌లలో బంధించారు. ఇలా నగరంలో సాగిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు కార్యకర్తలు, ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సైతం ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంతేకాదు రోజూ ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతుండగా, జననేత అడుగు పెట్టే సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలంతా రోడ్లుపైకి వచ్చి


జనంతో కలిసి కేరింతలు కొడుతున్న వైద్య విభాగం నేతలు డాక్టర్ మెహబూబ్ షేక్ తదితరులు

ఎదురేగి స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ జెండాలు రెపరెపలాడించారు. గజ మాలలతో అభిమాన నేతకు స్వాగతం పలికారు. పిల్లలు, యువత, వృద్ధులు, మహిళలు, పురుషులు ఇలా అన్ని వర్గాల వారు జగనన్నను చూసేందుకు ఎదురు చూశారు. బస్సు యాత్ర వారి వద్దకు చేరుకోగానే జగనన్నను చూసిన ఆనందంతో పరవశించిపోయారు. మళ్లీ నీవే రావాలి జగనన్న అంటూ నినాదాలు హోరెత్తించారు. జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వృద్ధులు ఆశీర్వాదాలు అందచేశారు.

అభిమాన నేత కోసం...

పాయకాపురం(విజయవాడరూరల్): తమ అభిమాన నేత, జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం వేలాది మంది ప్రజలు పలు గ్రామాల నుంచి తరలివచ్చారు. 64వ డివిజన్ కండ్రిక జంక్షన్ చేరుకొని జగనన్న బస్సు యాత్ర రాక కోసం వేచి చూశారు. సిద్ధం బస్సుయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి నున్న, పాతపాడు, వీలేజి కండ్రిక పరిసర ప్రాంతాల నుంచి తమ అభిమాన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనులారా చూసేందుకు ప్రజానీకం కండ్రిక జంక్షన్ చేరుకున్నారు. ఆ ప్రాంతంలో రోడ్డు పై ఖాళీ లేక బస్సు షెల్టర్ పై నిలబడి తమ నాయకునికి స్వాగతం పలికారు. కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ మహిళలతో కలిసి బస్సు యాత్ర దిగ్విజయంగా సాగాలని కోరుతూ గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. డివిజన్లోని పార్టీ నాయకులు జేసీబీ మిషన్ పై నుంచి జగనన్నపై పూలజల్లు కురిపించారు. వర్షం కురిసి వెలిసిన తర్వాత తండోప తండాలుగా జనం తరలివచ్చారు. వర్షంలోనూ వేలాది మంది ప్రజలు తమ అభిమాన నేతను కనులారా వీక్షించారు.




జగనన్న రాక కోసం బారులు తీరిన జన సందోహం

బస్సు యాత్రకు విశేష స్పందన


వైఎస్సార్ కటౌట్ తో నిలబడిన అభిమాని

గుణదల(విజయవాడ తూర్పు): సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు విశేష స్పందన లభించింది. విశాలాంధ్రరోడ్డు మెట్రో సెంటర్, చుట్టుగుంట కూడళ్ల మీదుగా శనివారం బస్సు యాత్ర సాగింది. ఈ యాత్రకు మద్దతు ప్రకటించేందుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. దీంతో ఆయా రోడ్లు కోలాహలంగా మారాయి. సీఎం జగన్ వెంట పేదలు, వృద్ధులు, మహిళలు, యువతీ యువకులు బస్సు యాత్రకు మద్దతుగా ముందుకు సాగారు. ప్రజలకు అభివాదం చేస్తూ జగనన్న ముందుకు సాగారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కటౌట్‌తో మెట్రో సెంటర్ వద్ద ఓ అభిమాని ఆకర్షణగా నిలిచాడు. రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటూ ఆ అభిమాని వైఎస్ కటౌట్‌కు క్షీరాభిషేకం చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. కుంభవృష్టిలా కురిసిన వానను సైతం లెక్క చేయకుండా పార్టీ జెండాలు రెపరెప లాడిస్తూ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

జగనన్నకు జనం బ్రహ్మరథం

అజిత్‌సింగ్‌నగర్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర శనివారం సింగ్‌నగర్ ప్రాంతంలో దిగ్విజయంగా సాగింది. తమ అభిమాన నాయకుడికి జనం బ్రహ్మరథం పట్టారు. సింగ్‌నగర్, ప్రకాష్‌నగర్, పాయకాపురం, కండ్రిక పరిసర ప్రాంతాలన్నీ జన సందోహంతో కిటకిటలాడాయి. వృద్ధులు, మహిళలు, చిన్నారులు సైతం స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి జగనన్నను కనులారా చూసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలిసారి సింగ్‌నగర్ ప్రాంతానికి విచ్చేయడంతో వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్లు ఇసరపు దేవి, ఎండీ షాహీనాసుల్తానా, అలంపూరు విజయలక్ష్మీ, ఉమ్మడి వెంకట్రావ్, మోదుగుల తిరుపతమ్మ, యరగొర్ల తిరుపతమ్మలు, ఎండీ హాఫీజుల్లా, అవుతు శ్రీనివాసరెడ్డి తదితరులు గజమాలలు, తీన్‌మార్‌లతో ఆహ్వానం పలికారు.

వర్షంలోనూ పోటెత్తిన జన సందోహం


జగనన్నను ఫొటోలు తీసుకుంటున్న యువకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): నగరంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన బస్సు యాత్రకు విశేష స్పందన లభించింది. సాయంత్రం నాలుగు గంటలకే వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు బస్సుయాత్ర రూట్‌లకు చేరుకున్నారు. ఒక పక్క భారీ వర్షం కురుస్తున్నప్పటికీ జగనన్న కోసం ఉత్సాహంగా ఎదురు చూశారు. చుట్టుగుంట అల్లూరి సీతారామరాజు వంతెన, ఫుడ్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు బారులు తీరారు. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా జగనన్న కోసం నినాదాలు చేస్తూ ఆసక్తిగా బస్సుయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దారి పొడవునా గజమాలలు, డప్పు వాయిద్యాలు , బేతాళ సెట్టు, కోలాట నృత్యాలతో జైజగన్ జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. యువత గోడల పైకి ఎక్కి ఫొటోలు తీసుకునేందుకు ఎగబడ్డారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు , అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దుర్గాపురంలో బెలూన్‌లతో సందడి


ఫుడ్ జంక్షన్ వద్ద అభిమానుల కోలాహలం


వర్షంలో ఎదురు చూస్తున్న ప్రజలు


ఫుడ్ జంక్షన్ వద్ద ఉత్సాహంగా కోలాటం చేస్తున్న మహిళలు